విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 04, జూలై 2023

శానిటేషన్ కార్మికులకు వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో శానిటేషన్ అండ్ స్వీపర్స్ సమస్యలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమం నంద్యాల పట్టణ అధ్యక్షులు భూమిని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ శివ బాలకృష్ణ హాజరు కావడం జరిగింది. పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాస్, బాలకృష్ణ మాట్లాడుతూ పట్టణంలోవివిధ రంగాల్లో పనిచేస్తున్న శానిటే షన్ స్వీపర్స్ కి కేవలం 3000నుండి 6000మాత్రమే ఇస్తున్నారని, ఇచ్చే ఆ తక్కువ వేతనం కూడా నెల నెల ఇవ్వ కుండా ఐదు ఆరు నెలలు పెండింగ్ పెడుతున్నారన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యం లేదని, ఉద్యోగ భద్రత లేదని, కనీసం నెలలో ఒక సెలవు కూడా ఇవ్వడంలేదన్నారు. ముఖ్య మంత్రి ప్రకటించిన జీవో నెంబర్ 549 ప్రకారము 16000ఇవ్వాలని, వీరిని అప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆర్టీసీ స్వీపర్సు, పబ్లిక్ టాయిలెట్స్ వర్కర్స్ , మున్సిపల్ స్కూల్‌లో పనిచేసే ఆయాలు, స్వీపర్సు పాల్గొన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకపోయినా పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు వెంటనే కల్పించకపోయినా రాష్ట్రవ్యాప్త ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ధర్నా అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి కార్మికుల సమస్యలు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సుబ్బయ్య, కార్మికులు ఈశ్వరమ్మ, పెంచలమ్మ, సలామీ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పోటీపడ్డారుఆషాడ పౌర్ణమి కావడంతో అధిక సంఖ్యలో భక్తులుశ్రీశైలం చేరుకొని పవిత్ర పాతాళ గంగలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వేకువ జాము నుండే నుండే క్యూ లైన్ లో వేచి ఉన్నారు సుమారు 40 వేలకు మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా.

శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - బనగానపల్లి : పిరమిడ్ ధ్యాన కేంద్రం వారి ఆధ్వర్యంలో శాఖాహార దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి పోలీస్ స్టేషన్, జీఎం టాకీస్, ఆస్థానం రోడ్, పాత బస్టాండ్ మీదుగా మంగళవారం పేటలోని పిరమిడ్ ధ్యాన కేంద్రం వరకు శాఖాహారులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బనగానపల్లె నియోజకవర్గం శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి ర్యాలీలో పాల్గొని శాఖాహారులకు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ శాఖాహారులను ఉద్దేశించి మనిషి ఆరోగ్యంగా ఆనందంగా ,విజ్ఞానంగా జీవనాన్ని కొనసాగించాలంటే శాఖాహారంతో పాటు ధ్యానము, యోగ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు గాదం శెట్టి వేణుగోపాల్, డాక్టర్ గాదం శెట్టి రామనాథ్, డాక్టర్ రవి కుమార్, కిషోర్, టీచర్ ప్రభాకర్ రెడ్డి, మారుతి షోరూం యజమాని గుండా రవికుమార్, గుండా సుప్రజా లతోపాటు పెద్ద సంఖ్యలో పిరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యులు,మహిళలు పాల్గొనడం జరిగింది.

కాలువ నిర్మాణంలో నాణ్యతకు నామాలు

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలోని కొత్త కొట్టాల గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు విమర్శలకు తావిస్తున్నాయి నాసి రికం కంకర వినియోగించడంలో ప్రజలు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎంత కాలం మనగడం ఉంటుందని ప్రజల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు .బండి ఆత్మకూరులో 40 సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి డ్రైనేజీ కాలువ నిర్మాణం కోసం కోటి రూపాయలు నిధులు మంజూరు చేశారు .అయితే పనులు చేపట్టిన కాంట్రాక్టర్ 40ఎంఎం,.20ఎంఎం కంకర ను నాసి రకం వినియోగిస్తున్నారు ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూ ఎస్ఈ లక్ష్మీ నరసింహ వివరణ కోరగా కంకర నాణ్యతగా పరిశీలించామన్నారు.

ఘనంగా సమైక్య క్రైస్తవ దినోత్సవం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : క్రైస్తవ మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో క్రైస్తవ దినోత్సవం ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ పాస్టర్ ఫెలోషిప్ చైర్మన్ బండెల రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు శిష్యులలో ఒకరైన సెయింట్ థామస్ క్రీస్తుశకం 52వ సంవత్సరమున భారతదేశంలోకి వచ్చి క్రీస్తు సువార్త ప్రారంభించి వేలాదిమందిని క్రీస్తు మార్గంలోనికి నడిపించి క్రీస్తు శకం 72వ సంవత్సరంలో జులై 3వ తేదీన హతసాక్షిగా క్రీస్తు కొరకు చనిపోయారన్నారు. ఆయన చనిపోయిన రోజున పురస్కరించుకుని భారత దేశంలో ఉన్న క్రైస్తవులు ఈరోజున భారత దేశ క్రైస్తవ దినోత్సవం గా పరిగణించి ప్రత్యేక ప్రార్థనలు చేసి సెయింట్ థామస్ ని జ్ఞాపకంగా మననం చేసుకుంటారని తెలిపారు. సమైక్య నాయకులు, డోన్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ మీ భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం రేమడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నార చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి, గ్రామాల్లో సమస్యల తెలుసుకుంటూ, ఇంటింటికీ తిరిగి టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు గౌరు చరితమ్మ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేమడురు గ్రామ ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ బజారన్న,పాల మద్దిలేటి, పుల్లన్న,బాల మద్దిలేటి,రామ నాయుడు, మద్దిలేటి,ఆర్ మద్దిలేటి, మండల అధ్యక్షుడు డి.రామాంజనేయులు,పెద్ద కొట్టాల రంగ రెడ్డి,దొడ్డి పాడు బాషా,పుసులూరు కృష్ణ,లింగ రెడ్డి,బొల్లారం మస్తాన్,విజయ్, చిన్నటేకూరు మురళి,మరియు నాయకులు కార్యకర్తలు టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

ఇళ్ళ స్థలాల్లో రీ సర్వే

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో డాక్టర్ వేణుగోపాల్ గౌడ్ కాలనీలో 20 సంవత్సరాల క్రితం ఇచ్చిన ప్లాట్లను సోమవారం రీసర్వే చేశారు. 60 ప్లాట్ల విలువ కోటి 20 లక్షల రూపాయలు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. కొన్ని కారణాల వల్ల 20 సంవత్సరాల నుండి ప్లాట్లను రీసర్వే చేయలేదన్నారు. ఇప్పుడు గ్రామ సర్పంచ్ పల్లవి, నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్లాట్లను రీసర్వే చేయడం జరిగిందన్నారు. అలాగే ప్లాట్ల మధ్యలో 20 అడుగుల రోడ్డును కేటాయించారు. గ్రామస్తులు తమ వద్ద ప్లాట్ కు సంబంధించిన పట్టాను తీసుకొని వచ్చిన వారికి వాళ్ల హద్దులు ఎక్కడ వరకు ఉన్నాయో సర్వేయర్లు చూపించడం జరిగింది. ఇందుకు గ్రామస్తులు సర్పంచ్ పల్లవికి, నరేష్ కుమార్ గౌడ్ కు, సర్వే సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు రామాంజనేయులు, రాజు, గ్రామ పెద్దలు నాగరాజు, శరణప్ప, మానప్ప, అంజినయ్య, హనుమంతు, వెంకటేష్, హనుమప్ప, తిక్కన్న, ఆంజనేయులు, మాబుసాబ్, తాత కొండన్న తదితరులు పాల్గొన్నారు.

భూత వైద్యుడు రమణయ్య నుండి ప్రాణ రక్షణ కల్పించండి

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా గడివేముల మండలం చిందుకూరు గ్రామానికి చెందిన ఎర్రమటం మల్లేశ్వరి కొంతమంది మహిళల ద్వారా గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామ బుడగ జంగాల కులానికి చెందిన భూత వైద్యుడు విభూది రమణయ్య తన అవసరాలకు ఆస్తిని చూపి 10 లక్షల రూపాయలు అప్పు తీసుకుని తిరిగి ఇమ్మని అడిగితే నేను క్షుద్ర పూజలు చేస్తాను మిమ్మల్ని చేతబడి చేస్తానని బెదిరించి భయపడిస్తున్నాడని విభూది రమణయ్య నుండి మాకు ప్రాణహాని ఉందని మా డబ్బులు మాకు ఇప్పించి మాకు ప్రాణ రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ రఘువీరా రెడ్డిని మెర పెట్టుకుని స్పందన ద్వారా అర్జీ ఇవ్వడం జరిగిందని వారికి సిపిఐ అండ ఉంటుందని సిపిఐ కార్యవర్గసభ్యులు మోటారాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు సామేలు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బాధితురాళ్లు మల్లేశ్వరి, వసుమతి, శారద, సాలమ్మ, గంగా కస్తూరి, రమణమ్మ, లక్ష్మమ్మ, ఆశ, హసీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు మోటా రాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న మాట్లాడుతూ మల్లీశ్వరి తన భర్తకు ఆరోగ్యం బాగా లేకపోతే గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామానికి చెందిన బుడగ జంగాల విభూది రమణయ్య దగ్గరకు వెళ్తుండేవారని, ఇదే అదనుగా అవసరాల నిమిత్తం తన ఆస్తిని చూపుదు ఆయకపు ఖరారు చేపించి గ్రామంలోని కొంతమందితో దాదాపు పది లక్షల రూపాయలు ప్రామిసి బాండ్ ద్వారా అప్పు తీసుకున్నాడని, దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్న అప్పు ఇవ్వమని అడిగితే నేను క్షుద్ర పూజలు చేస్తానని, డబ్బులు ఇవ్వమని గట్టిగా అడిగితే క్షుద్ర పూజల ద్వారా మిమ్మలను చేతబడి చేసి చంపుతానని బెదిరించి భయపడిస్తున్నాడని ఆరోపించారు. డబ్బులు అడగడానికి పోతే ఇలా బెదిరించడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా పోలీసు అధికారులు విభూది రమణయ్య నుండి మహిళలకు ఇవ్వాల్సిన 10 లక్షల రూపాయలు ఇప్పించి వారికి ప్రాణ రక్ష కల్పించేందుకు చొరవ చూపాలని వారి సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సిపిఐ పార్టీ వారికి అండగా తోడుగా ఉంటుందని తెలిపారు.

మొక్కజొన్న విత్తనాలు పట్టివేత

విశాలాంధ్ర - వెల్దుర్తి : కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణంలోని బాలాజీ పెస్టిసైడ్స్ విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా సోమవారం తనిఖీలు చేపట్టారు. విత్తన దుకాణాల్లోని రిజిస్టర్లను స్టాక్ బోర్డులను లైసెన్సులను అనుమతి పత్రాలను బిల్లులను గోడౌన్ లో ఉన్న విత్తనాలను నిలువలను తనిఖీ చేయడంతో 1328 ప్యాకెట్ల మొక్కజొన్న విత్తనాలకు సంబంధించిన సరైన పత్రాలు లేవని వీటి విలువ 21 లక్ష 24 వేల రూపాయలు విలువ గల విత్తనాల విలువలను తాత్కాలికంగా అమ్మకాలను నిలుపుదల చేస్తూ ఆదేశాలను జారీ చేశారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లు బిల్లులు బుక్ స్టాకు బోర్డులను రోజువారీగాస్టాక్ పాయింట్ తెలపాలని ఆదేశించారు.

చెంచు కాలనీలో ఇద్దరి మరణాలపై విచారణ

విశాలాంధ్ర - పాములపాడు : గత నెల 23 24వ తేదీలలో నాగమల్లి (10), పెద్ద వీరన్న (45)మరణించడం జరిగింది. ఈ మరణా లపై డిఎల్ఓ శారద భాయ్ మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి, ఎంపీడీవో గోపికృష్ణ విచారణ నిమిత్తం సోమవారం నాడు వేంపెంట చెంచుగుడాన్ని సందర్శించి మరణించిన కుటుంబాల

సభ్యులతో మరణాల గల కారణా లపై అడిగి తెలుసు కున్నారు. డాక్టర్ నాగలక్ష్మి దేవి మాట్లాడు తూ నాగవల్లి టీ బి వ్యాధి మందులు ఆరు నెలలు తినిందని ఆమె కోర్సు జూన్‌నెల 20నాటికి కోర్స్ అయిపోయి నట్లు డాక్టర్ వెల్లడించారు అదేవిధంగా పెద్ద వీరన్న కు టి బి వ్యాధి కోర్స్ అయిపోయి నట్లు తెలిపారు పెద్ద వీరన్న ఆయాసంతో బాధపడుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని ఆమె వెల్లడించారు వీరికి పౌష్టిక ఆహారం కూడా అందించినట్లు ఆమె తెలిపారు విచారణ నివేదికను పై అధికారులకు పంపనట్లు ఆమె తెలిపారు ఎంపీడీవో మాట్లాడుతూ గిరిజనులకు వారి స్థితిగతులు జీవనోపాధి ఇంటి నిర్మాణాలపై విచారించినట్లు వారు తెలిపారు జగనన్న ఇల్లు మంజూరైనప్పటికిని ఇల్లు నిర్మించుకో లేని పరిస్థితి ఉందని గిరిజనులు తెలిపినట్టు తెలిపారు పై అధికారులకు నివేదిస్తామని తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పన్న హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ సర్వీస్ రిక్వెస్ట్‌లను క్లియర్ చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్‌సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్న సురక్షకు సంబంధించి పెండింగ్ లో వున్న సర్వీస్ రిక్వెస్ట్ లను వెంటనే క్లియర్ చేసి నివేదికలను అప్లోడ్ చేయాలని నియోజకవర్గ అధికారులు, సంబంధిత మండల అధికారులను ఆదేశించారు. చాగలమర్రి, దొర్నిపాడు, రుద్రవరం, సిరివెళ్ల, బనగానపల్లి, బేతంచర్ల అవుకు తదితర మండలాల్లో సర్వీస్ రిక్వెస్టు అధికంగా పెండింగ్ ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు సంబంధిత అధికారులు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు. 205 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లాస్థాయి ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగ విరజిలుతున్న శ్రీశైల మహా క్షేత్రంలోని భ్రమరాంబా దేవి అమ్మవారికి ఆషాడ పౌర్ణమి పురస్కరి ంచుకొని సోమవారం భ్రమరాంబ దేవి అమ్మవారిని పలు రకాల ఆకుకూరలు కూరగాయలు వివిధ రకాల ఫలాలతో అలంకరింప చేయించి ఉత్సవ పూజలను అర్చక వేద పండితులు సాంప్రదాయకంగా నిర్వహించారు. భ్రమరాంబా దేవి అమ్మవారితోపాటు అన్నపూర్ణాదేవి అమ్మవారికి ప్రేమదేవత అంకాలమ్మ అమ్మవారికి కూడా శాకాంబరి అలంకరణలు చేశారు .ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని అర్చక స్వాములు ,వేద పండితులు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించారు. అమ్మవారికి ఆషాడ పౌర్ణమి రోజున శాఖలతో అర్చించడం వలన అతివృష్టి,అన్నావృష్టి నివారించబడి సకాలంలో తగినంత వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండుతాయి అని కరువు కాటకాలు నివారించబడతాయని పురాణాలు చెబుతున్నాయి .అందుచేతనే లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ దేవస్థానం వారు ప్రతి సంవత్సరం కూడా ఆషాడ పౌర్ణమి రోజున అమ్మవారికి శాకంబరీగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పోటీపడ్డారు.

చాగలమర్రి : మండలంలోని ఆయా గ్రామాల్లో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి పురష్కరించుకొని చాగలమర్రి పట్టణంలోని షిర్డి సాయినాథుని ఆలయంలో భక్తులు షిర్డి సాయునా ధునికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు కైవ నరసింహ శాస్త్రి ఆధ్వర్యంలో మహిళలచే శ్రీ సాయినాథ వ్రతం చేయించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని ఆర్‌ఎస్.రంగాపురం గ్రామ సమీపంలో వెలిసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి స్వామి సమేత శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి సోమవారం 110 గ్రాములు బంగారు హారం దాతలు విరాళం వచ్చినట్లు ఆలయ ఈవో డి పాండురంగారెడ్డి ఆలయ చైర్మన్ బి సీతారామ చంద్రుడు తెలిపారు. గుంటూరు పట్టణానికి చెందిన పి. వెంకటరాజు కుమారుడు పి. ప్రదీప్ కుమార్ అమ్మవారికి బంగారు హారాన్ని విరాళంగా అందజేశారు. దాతకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గురు పౌర్ణమిని పురస్కరిం చుకుని అమ్మవారికి 100 కేజీలతో కూరగాయలతో శాకాంబరీ అలంకారం తో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు.

బనగానపల్లి : పట్టణం, మండల వ్యాప్తంగా సోమవారం గురు పౌర్ణమి,వ్యాస పూర్ణమి వేడుకలను అత్యంత వేడుకగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆషాడ మాసంలో వచ్చే పౌర్ణమిని గురు పౌర్ణమిగా, వ్యాసభగవానుడి పుట్టిన రోజుగా భావించి పూజలు చేయటం సంప్రదాయంగా వస్తోంది.అవుకు రహదారిలోని ఎస్సార్బీసి కాలనీలో భక్తుల పూజలు అందుకుంటున్న శిరిడి సాయి మందిరంలో, యాగంటిపల్లి రహదారిలోని షిరిడి సాయి ఆశ్రమంలో, స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు అందుకుంటున్న సాయి బాబా ఆలయంలో, నందవరం సదానంద ఆశ్రమంలో ఉదయంనుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు అల్పాహారం, అన్నదాన వితరణ కార్యక్రమాలు చేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామం

లో జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మికంగా మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. పిల్లకు మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇస్తున్న మధ్యాహ్నం భోజనం నాణ్యతంగా ఇస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మేడం మాట్లాడుతూ వారం లో మూడు పూటలు రావి జావా, మూడు పూటలు చిక్కిళ్ళు, ఐదు రోజులు గుడ్లు, మెనూ ప్రకారమే ఇస్తున్నాము అన్నారు. అదేవిదంగా మాకు 1600 మంది పిల్లలు ఉన్నారు, మాకు వంట వండాడ్డానికి రూము లేదు అన్నారు. సర్పంచ్ గారు వెంటనే ఎదో ఒక ఫండ్ ద్వారా కట్టించే ఏర్పాటు చేస్తాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు దాసరి లక్ష్మి దేవి భర్త లుముంబ, ఎంపిటిసి నామాల శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, సచివాలయం కన్వీనర్ రాఘంద్ర, చాప ఈరన్న, వైసిపి కార్యకర్తలు రామనాయుడు, టీచర్ రోషన్న తదితరులు పాల్గున్నారు.

టీచర్లను వేయండి మహా ప్రభో

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పూర్తి స్థాయిలో టీచర్లను కేటాయించి ఆదుకోండని విద్యార్థుల తల్లిదండ్రులు లోలోపల మదనపడుతుండగా,హెచ్ కొట్టాల లోని విద్యార్థుల తల్లిదండ్రులు ఒక అడుగు ముందుకేసి సోమవారం పాఠశాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ పాఠశాలలో మొతం 120 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ కేవలం ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు ఉండడం గమనార్హం. తమ పిల్లలు ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో పోటీ పడి,రాణించాలంటే ఖాళీగా ఉన్న మరో ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి,ప్రభుత్వం ఆదుకోవాని పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ ఎం. లక్ష్మీ దేవి,విద్యార్థుల తల్లిదండ్రులు బి.వి. సుబ్బయ్య, చాకలి కమ్మక్క,రాజి, జయలక్ష్మిలు ప్రభుత్వాన్ని నిలదీస్తూ,నిరసన కార్యక్రమం నిర్వహించారు.మా పిల్లలు భవిష్యత్ బాగుపడాలంటే పాఠశాలకు ఖచ్చితంగా టీచర్లు కావాల్సిందేనంటూ ధ్వజమెత్తారు. అనంతరం హెచ్ఎం ప్రమీల కు వినతిపత్రం సమర్పించగా, స్పందించిన ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని మండల విద్యాధికారికి దృష్టికి తీసుకెల్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమం విరమించారు.ఈ విషయంపై ఎంఈఓ జి.సోమశేఖర్ ను వివరణ కోరగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు కొరత వాస్తవమేనని, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య ను పరిష్కరించి,విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మహా లక్ష్మీ, సుబ్బమ్మ, గోపాల్, సూరి బాబు, నాగయ్య,నారాయణ, సావిత్రి,జ్యోతి, శ్యామల,రాజు, తదితరులతో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సీట్లు పెంచాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఉమ్మడి జిల్లాలైన కర్నూల్, నంద్యాల పరిధిలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బాలుర హాస్టల్లో సీట్లు పెంచాలని మాల మహానాడు నందికొట్కూరు తాలూకా అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వనజీర్ జీలానికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బాలుర సీట్లు చాలా తక్కువ ఉన్నాయని సీట్లు పెంచాలని కోరామన్నారు. స్పందించిన కలెక్టర్ వెంటనే గురుకులం డిసిఓ ఆఫీస్ మేడంను పిలిచి గురుకులాలపై వెంటనే ఎంక్వయిరీ చేయాలని ఆదేశించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ప్రతాప్, రాము పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తాం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : పిర్యాదు దారులకు తప్పక న్యాయం జరిగేలా చూస్తామని ఆర్డీఓ వెంకటరామిరెడ్డి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో పలు గ్రామాలనుండి రైతులు, భూ యజమానులు, భూములు కొనుగోలు చేసిన వారి నుండి భూ సమస్యలు వస్తూ ఉంటాయని అన్నారు. చిన్న చిన్న సమస్యలకు తక్షణ పరిష్కారం కార్యాలయంలోని సిబ్బంది వెనువెంటనే చూపుతున్నారని తెలిపారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిశీలించి భూ వివరాల సేకరణ, పొలం సర్వే నిర్వహించి ఎటువంటి పొరపాటుకు తావు లేకుండా పరిశీలన చేసి ఫిర్యాదుదారులకు న్యాయం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తామని వెంకటరామి రెడ్డి అన్నారు.

స్పందన అర్జీలను త్వరగా పరిష్కరించాలి

విశాలాంధ్ర - వెలుగోడు : మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి వచ్చిన స్పందన అర్జీలను త్వరగా పరిష్కరించాలని తహశీల్దార్ నారాయణరెడ్డి విఆర్వో లను కోరారు. స్పందన ద్వారా 3అర్జీలు వచ్చాయని, బోయరేవుల గ్రామానికి చెందిన చాబోలు మద్దమ్మ భూమి విషయంలో , జయ రాములమ్మ పాస్ బుక్ లో పేరు మార్పుకోసం,శివారెడ్డి మరణాంతర ము భార్య పేరు మీద ఆన్ లైన్ చేయాలని అర్జీలు వచ్చాయని అన్నారు.

వైసీపీ పతనం ఖాయం

విశాలాంధ్ర - ప్యాపిలి : రాష్ట్రాన్ని సరైన పాలన నడిపించాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలకు శనివారం అవుతుందని రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి పతనం కావని డోన్ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి సోదరుడు పెద్దనాగిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో నాలుగవ వార్డు చంద్రబాబు మేనిఫెస్టోను ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత వారికే దక్కిందని అంతేకాకుండా నిత్యాసర సరుకులు, విద్యుత్ బిల్లులు విపరీతంగా పెంచి ప్రజలకు పెను బారం మోపిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న సుంకయ్య, ఎర్రగుంట పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, గొల్ల రామ్మోహన్, అంకిరెడ్డి, పెద్ద గండికోట రామాంజనేయులు, చల్ల వీరాంజనేయులు, నాగేంద్ర, చల్లా అనుదీప్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈ కేవైసి చేసుకోవాలి

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండల పరిధిలో పీఎం కిసాన్ పథకం కింద నమోదైన 452 మంది రైతులు ఇంతవరకు ఈ కేవైసీ చేసుకోలేదని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వెలుగోడు రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం ఏ.ఓ ఈకేవైసి పేసియల్ ఆప్ ద్వారా పరిశీలించారు. ఏ.ఓ మాట్లాడుతూ రాబోయే 13 వ విడత పిఎం కిసాన్ డబ్బులను ఈ కేవైసి చేసుకొని రైతులకు నిలిపివేయడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఈనెల 31 తేదీలోపు దగ్గరలో ఉన్న ఆర్బికే సెంటర్ ను గానీ, మీసేవ కేంద్రం గానీ, కామన్ సర్వీస్ సెంటర్ ను గానీ సందర్శించి ఈ కేవైసీ చేసుకోవలసిందిగా చెప్పారు. అదేవిధంగా 24 మంది రైతులుఆధార్ పేరులో మార్పులు చేసుకొని ఉన్నారు. వీరు కూడా సంబంధిత ఆర్బికె సిబ్బందిని కలిసి కొత్త ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించి పీఎం కిసాన్ పోర్టల్‌లో మార్పులుచేసుకోగలరు. ఎన్ పి సి ఎల్ ఇనాక్టివ్ ఉన్న రైతులు (52) వారి బ్యాంక్ అధికారిని సంప్రంధించి ఎన్ పి సి ఎల్ ఆక్టివ్ చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు రామకృష్ణ వెంకట శివ పాల్గొన్నారు.

వైద్యులు దైవ సమానులు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వైద్యులు దైవ సమానులని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ ఐక్యవేదిక నగర అధ్యక్షురాలు మీసాల సుమలత పేర్కొన్నారు. సోమవారం కర్నూలు నగరంలోని గాయత్రీ స్టేట్ సద్గురు దత్త పాలి క్లినిక్ లో మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహిళలు సమాజ సేవకులు, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మను శాలువా కప్పి పూల బొకేతో సన్మానం చేశారు. తల్లితండ్రులు పిల్లలకు జన్మనిస్తే వైద్యులు వారికి పునర్జన్మని ఇస్తారని ఆమె తెలిపారు.

సరెండర్ లీవ్ సొమ్మును ఇప్పించండి

విశాలాంధ్ర - కర్నూలు : నగర పాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగంలో పని చేస్తున్న పర్మి వెంట్ పారిశుద్ధ కార్మికులకు 2021- 2022,2022 -2023 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన రావలసి ఉన్న సరెండర్ లీవ్ సొమ్మును తక్షణమే ఇప్పించాలని పారిశుద్ధ కార్మిక సంఘం ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి, సాయిలు, కర్నూలు నరపాలక సంస్థ కమిషనర్‌కి బి భార్గవ్ తేజను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖ వైద్యశాఖ ఇతర శాఖలకు ఉద్యోగస్తుల ఖాతాలో ప్రభుత్వం సరెండర్ లీవ్ సొమ్మును జమ చేస్తున్నారు కానీ నిత్యం పారిశుద్ధ విధులను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కర్నూల్ పారిశుద్ధ కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవు సొమ్మును నేటి వరకు వారి ఖాతాలో జమ చేయకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఫైనాన్షియల్ శాఖ వారితో మాట్లాడి కార్మికులకు ఖాతాలో సరెండర్ లీవు సొమ్మును జమ అయ్యేలా చూడాలని కర్నూలు నగరపాలక కమిషన్‌ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో సరెండర్ లీవులు ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

న్యాయవాదుల సమస్యలపై నిరసన

విశాలాంధ్ర కర్నూలు లీగల్ : భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు కర్నూలు జిల్లా వివిధ భారసోసియేషన్ న్యాయవాదుల సమస్యలపై కర్నూల్ జిల్లా సమస్యలపై నిరసన కార్యక్రమం ఉంటుందని భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రంగనాథ్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ కృష్ణయ్య, బిఎస్ రవికాంత్ ప్రసాద్, కోశాధికారిలు పి దస్తగిరి లో సోమవారం ఒక ప్రకటన తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టం 2021 తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 100కోట్లు ప్రకటించిన 25కోట్లు మాత్రమే ఇచ్చారని మిగతా 75కోట్లు ఇవ్వాలని దానిపైన పోరాటం కొనసాగిస్తామన్నారు.న్యాయవాదుల సమస్యల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతనే ఉందని రేపు జరగబోయే నిరసనకు న్యాయవాదులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - ఆస్పరి : వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల బిగింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ నాయకులు నరసప్ప, నాగేష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న, దస్తగిరి, డిహెచ్ పిహెచ్ మండల కార్యదర్శి రామచంద్ర లు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని ములగుందం, బిల్లేకల్లు గ్రామాలలో సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయుల కేంద్రాల వద్ద ధర్నా కార్యక్రమాలను చేపట్టారు.వారు మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పుడు గృహ వినియోగ కనెక్షన్లకు స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లు బిగించడానికి పూనుకోవడం గర్హనీయమని పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత కరెంటును కొనసాగించాలని, ఉపాధి హామీ పథకంను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయ సిబ్బందికి వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏపీ రైతు సంఘం నాయకులు సభ్యులు లోకయ్య, తిక్కయ్య, గౌరవ దస్తగిరి, నాగప్ప, గాజులింగుడు, సంజప్ప, ఆంజనేయ్య, లక్ష్మన్న, మల్లికార్జున, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - హొళగుంద : గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు .గ్రామ సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతనలో గ్రామసభ సోమవారం జరిగింది. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని తాయమ్మ గుడి శాలి కాంప్లెక్స్ దిడ్డి వీధి న్యూ బీసీ కాలనీ ప్రజలకు కొత్తగా పైప్ లైన్ వేసి తాగునీటి సౌకర్యం సరఫరా చేశామన్నారు కొత్తగా ఫిల్టర్ బ్యాడ్ నుండి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ వరకు పైపులై నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు .ఇంటి పన్ను వసూలు 64% వసూల్ అయిందని 1700 కొళాయి కనెక్షన్లు ఉన్నాయని 39 లక్షల రూపాయలు ఉండగా 42 శాతం వసూలు చేశామని తెలిపారు. ఆదాయం 49 లక్షల రూపాయలు ఉండగా 47 లక్షల రూపాయలు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేశామని పేర్కొన్నారు.ఈ గ్రామసభ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు చిన్న మల్లయ్య ,ఖాదర్బాషా ,శశిధర్ ,వైకాపా నాయకులుపంప ,అనుమప్ప ,మల్లయ్య ,శిక్షావలి, ప్రజలు వాలంటీర్లు గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగా గురువులకు సన్మానం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : గురుపౌర్ణమి సందర్భంగా యోగా గురువులను సన్మానించడం తమ అదృష్టమని టిజి భరత్ యోగా కేంద్రం గౌరవ అధ్యక్షులు సముద్రాల హనుమంతరావు అన్నారు. సోమవారం నగరంలోని కిడ్స్ వరల్డ్ టి జి భరత్ యోగా కేంద్రం లో యోగా సభ్యులు గురువులు శ్రీవాణి,కళ్యాణ్,బలరాం దంపతులను ఘనంగా సన్మానించారు.సముద్రాల హనుమంతరావు మాట్లాడుతూ కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు నయం కావడం, కరోనా టైంలో సభ్యులకు ఎవరికీ కూడా కరోనా రాకుండగా ఎవరికి వారు ఆరోగ్యాన్ని కాపాడు కోగల్గినామంటే గురువులు యోగలో ఆసనాలు, ప్రాణాయామం ధ్యానము చేయించడం వల్లనే సాధ్యపడిందన్నారు. టీజీ భరత్ ఉచితంగా ఏర్పాటు చేసిన యోగకేంద్రంలో ఉదయం 6గంటల నుంచి 7:30వరకు మహిళలు, పురుషులకు యోగ క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత యోగా కేంద్రం నిర్వహి స్తున్న టీజీ భరత్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, కార్యదర్శి బలరాం, కోశాధికారి మీరాబాయి,ఖాదర్ బాషా జయంతి,కొత్తకోట సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, మన్మథ రావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని, నరరూప రాక్షసుడు జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు విమర్శించారు. సోమవారం దేవీ పంక్షన్ హాలులో టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడు ప్రమానస్వీకారోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.టీడీపీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జి ప్రభాకర్ చౌదరి బీటీ నాయుడు చేత ప్రమాణస్వీకారం చేయించారు. టీడీపీ కోడుమూరు ఇన్‌చార్జి ఏ ప్రభాకర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్‌పాలనలో అక్రమ కేసులు, ఇసుక, మందు మాఫియా జరుగుతుందని ఇటువంటి విధ్వంసకరమైన వ్యక్తిని ఇంటికి పంపించాలని కోరారు. బీటీ నాయుడు కర్నూలు జి ల్లా అధ్యక్షుడుగా ఎంపిక కావడం సంతోషమని తెలుగుదేశంలో బీసీలకు ఎప్పుడు పెద్దపీట ఉంటుందన్నారు. బీటీ నాయుడు నాయకత్వంలో రాబోయో ఎని ్నకలలో జిల్లాలో 7అసెంబ్లీ, కర్నూలు పార్లమెంట్ స్థానంలో విజయం సాధించాలని పిలుపు నిచ్చారు. టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ఆర్డీఎస్, గుండ్రేవుల, వేదవతి నదులు పూర్తి అవుతాయన్నారు. ప్రతి కార్యకర్త చంద్రబాబునాయుడును సీఎం చేసే వరకు సైనికునిలా పనిచేయాలన్నారు. జిల్లాలో 7 అసెంబ్లీ, కర్నూలు ఎంపీ సీటును మీ అందరి సహకారంతో ా విజయం సాధిస్తామన్నారు. అనంతరం మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, ప్రభాకర్‌చౌదరి, పార్థసారధి, సుజాతమ్మ, కేఈ శ్యాంబాబు, టీజీ భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మీనాక్షినాయుడు, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మైనారిటీ నాయకులు అహ్మద్ హుసేన్ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం నూతన అధ్యక్షులు బీటీ నాయుడుకు టీడీపీ నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పూలమాలలు, శాలువలు, బొకెలతో సన్మాణం చేశారు.పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నశించాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు ఇచ్చేదాకా సీపీఐ పోరాట%శీ% కొనసాగుతుందని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం సీపీఐ దేవనకొండ మండల సమితి ప్రధాన కార్యదర్శి ఎం.నరసారావు ఆధ్వర్యంలో హంద్రీ-నీవా పెండింగ్ పనుల పూర్తి కోసం మండల పరిధిలోని నేలతలమర్రి గ్రామం నుండి దేవనకొండ వరకు సీపీఐ పాదయాత్ర కార్యక్రమాన్నినిర్వహించారు.సాయంత్రం పాదయాత్ర ముగింపు సభ దేవనకొండ బస్టాండ్ ప్రాంతంలో జరిగినది. ముగింపు సభలో సీపీఎం పార్టీ నాయకులు యూసుఫ్, అశోక్ లు సంఘీభావం తెలిపారు. అనంతరం ఈ సభలో ముఖ్య అతిథులుగా బి.గిడ్డయ్య, కే. మద్దిలేటి శెట్టి పాల్గొని మాట్లాడుతూ.. హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు జిల్లాలో 86వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాల్సి ఉండగా కేవలం దేవనకొండ మండలానికి మాత్రమే 45 వేల ఎకరాల ఆయకట్టు విస్తీర్ణానికి సాగునీరు అందించాల్సిన లక్ష్యం నేటికీ నెరవేర్చడంలో పాలక ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఇప్పటికీ అధికార లెక్కల ప్రకారం పంట కాలువల నిర్మాణం ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. మండలంలో ఉన్న చెరువులన్నింటిని తక్షణమే హంద్రీ-నీవా నీళ్లతో నింపాలని డిమాండ్ చేశారు. హంద్రీ-నీవా ఆయకట్టు స్థిరీకరణ పనులు తక్షణమే పూర్తి చేసి ఈ మండల రైతాంగానికి సాగునీరు వివిధ గ్రామాల ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నేటి వరకు హంద్రీనీవా సాగునీటి ని నోచుకోని మిగులు గ్రామాలకు ప్రధాన కాలువను మళ్లించి గుండ్లకొండ దగ్గర ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి సాగునీరు ఇవ్వాలన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వడ్డె రాజశేఖర్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విరుపాక్షి సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్ నాగేంద్రయ్య ఆలూరు మండల కార్యదర్శి రామాంజి రైతు సంఘం సీనియర్ నాయకులు యాటకల్లు ఆంజనేయ, కండప్ప .తిమ్మప్ప,బాలాజీ, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు వెంకటేశ్వర్లు నరసింహులు నల్ల చలమల శాఖ కార్యదర్శి బజారి గుడిమరల శాఖ కార్యదర్శి తుకారం కోటకొండ శాఖ కార్యదర్శి హరిచంద్ర పాలకుర్తి శాఖ కార్యదర్శి అశ్వద్ధామ కరివేముల శాఖ కార్యదర్శి నరసింహులు కుంకనూరు శాఖ కార్యదర్శి గోపాల్ ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మధు

భాస్కర్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పరమేష్ రమేష్ హమాలీ యూనియన్ నాయకులు దస్తగిరి రమేష్ నాగరాజు ఆటో యూనియన్ నాయకులు బడే సాహెబ్ వెంకటేష్ కార్పెంటర్స్ యూనియన్ నాయకులు సుల్తాన్ సాహెబ్ టైలర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్ భాషా రామాంజనేయులు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోమేష్ వీరేష్ దొమ్మర కులస్తులు ధర్మ రాము నరసమ్మ సరోజ లక్ష్మీ జానకి కండోజి కమల పెద్ద ధర్మరాజు లలిత సిపిఐ నాయకులు రాజశేఖర్ దుబ్బ నరసింహులు ఉచ్చరప్ప పెద్ద రంగన్న గొల్ల నాగరాజు సురేంద్ర వీరాంజనేయులు ఆస్పరి యువజన సంఘం నాయకులు రమేష్ రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆహారాన్ని పండించే అన్నదాతను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : తెలంగాణా ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు పెట్టుబడికి గాను ఎకరాకు 10వేల రూపాయలు సహాయం అందించాలని ఏపీ రైతుసంఘం జిల్లా ప్రదాన కర్యాదర్శి కె జగన్నాథం డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ నగర సహాయ కార్యదర్శి శీనివాసరావు అధ్యక్షతన పెద్దటేకూరు, చిన్నటేకూరు సచివాలయాల్లో వినతి పత్రం అందచేవారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45లక్షల రూపాయల రుణ భారంతో ఉన్నారన్నారు. దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉన్నని, వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటి చిన మద్ధతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. కనీస మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వాలు ఆటకెక్కించిందని, రైతు సంఘాలు కోరుతున్నట్లు మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు ఏ మాత్రం సిద్ధంగా లేదన్నారు. 50సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతి నెల 10వేల రూపాయలు పింఛను అందించాలన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయ కుంటే సామూహిక దీక్షలు మరియు రైతులను కౌలు రైతులను సమీకరించి రాష్ట్ర కేంద్రం విజయవాడలో రైతు దీక్షలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పెద్దటేకూరు సచివాలయ కార్యదర్శి వారికి చిన్నటేకూరు సచివాలయ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి పుల్లన్న,రామాంజనేయులు, సురేంద్ర యాదవ్, దొడ్డిపాడు మమ్మద్ సా,సంజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆదోనిటౌన్ : పొరుగు రాష్ట్రం తెలంగాణ లో పంట పెట్టుబడికి ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందించినట్టు ఏపీలో కూడా ఎకరాకు పదివేల రూపాయలు పంట పెట్టుబడి సాయం అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.అజయ్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక 23వ సచివాలయం ముందు సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్. సుదర్శన్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టారు.నాయకులు మాట్లాడుతూ రైతులు వేసిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం కనీసం మద్దతు ధరల లభించకపోవడంతో రైతులు చాలా నష్టపోతున్నారనిమండిపడ్డారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వాగ్దానం చేసిన సీఎం, దాని అమలకు నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.సాగు ఖర్చులు పెరిగిపోతున్నాయని, మాది రైతు ప్రభుత్వమని చెప్పు కునే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతును నష్టాలపాలు కాకుండా ఆదు కోవాలని అన్నారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శిలు ఏ. విజయ్, ఎస్.కుమార్ స్వామి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శులు ప్రకాష్, వెంకన్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, అంజిత్ గౌడ్ నాయకులు లింగన్న, పుష్పరాజు, సీపీఐ నాయకులు నరసింహులు, గిరి, గోవిందు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నందవరం : కౌలు రైతులందరిని ఆదుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తరహాలో మన రాష్ట్రంలో ప్రతి రైతుకు ఎకరానికి 10 వేల రూపాయల సాగుసాయం అందించాలని ,ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పంపన్న గౌడ్,అన్నారు.సోమవారం నందవరం సచివాలయం 1 నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.మాట్లాడుతూ.రైతుసంఘాలు కోరుతున్నట్లు మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు ఏ మాత్రం సిద్ధంగా లేవు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానం అమలుకు నోచుకోలేదు. శాంతన్న, విజయ్ కుమార్, మునిస్వామి,దేవేంద్ర, మల్లేష్,రామలింగడు, సుందర రాజు,రైతులు పాల్గొన్నారు.

పత్తికొండ : ఎకరాకు పదివేల రూపాయలు పంట పెట్టుబడి సాయం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజా సాహెబ్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్న లు డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంతోపాటు, మండలంలోని చిన్నహుల్తి, జూటూరు, పందికోన, దూదే కొండ, కోతి రాళ్ల, పులికొండ గ్రామ సచివాలయాలలో వినతి పత్రాలు సమర్పించారు. మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, పురుగులమందులు రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేసి, పంట పెట్టుబడి కింద ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,ఏఐటీయుసి తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, నాయకులు గుండు భాష, ఎం.కే. సుంకన్న, పెద్ద ముని, నరసింహులు, భక్షాలఈరన్న, జోహారాపురం కాశి, పెద్దయ్య, మురళి పాల్గొన్నారు.

ఆలూరు : తెలంగాణ ప్రభుత్వ తరహాలో ఏపీ ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేల ప్రకారం సాగు పెట్టుబడి సహాయం ఇవ్వాలని కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు ఓతూరప్ప, హమాలీ సంఘం నాయకులు శివ లు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని ఆలూరు,1,2 పెద్దహొతూర్ 1,2, సచివాలయాల కేంద్రాల ముందు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలను నిర్వహించారు. మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు అప్పుల్లో కూరుకుపోయారని, దేశంలో రైతు ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. ఉచిత విద్యుతను కొనసాగించి, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. కేరళ తరహా చట్టం తేవాలని, 50 సంవత్సరాలు పైబడిన రైతుకు ప్రతినెల పింఛన్ ఇవ్వాలని డిమాండ్లతో జూన్ 26 నుండి జులై 31వరకు జరుగు దశలవారి కార్యక్రమాలను ప్రతి రైతు భాగస్వామ్యం అయ్యి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సచివాలయ కేంద్రాల ఇన్చార్జీలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగరాజు, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే విధంగా కుట్రలు పన్నుతున్నాయని, ఆహారాన్ని పండించే అన్నదాతను ఆదుకోవాలని ఏపీరైతు సంఘం జిల్లా అధ్యక్షు డు లక్ష్మిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని విరుపా పురం, 104 బసాపురం,మదిరే, హానవాలు వివిధ గ్రామాల్లో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు నరసప్ప, ఎల్లప్పల ఆధ్వర్యంలో సచివాలయాలలో రైతు సంఘం నాయకులు వినతి పత్రలు సమర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మిరెడ్డి మాట్లా డుతూ పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ రంగానికి అవసరమయ్యే ప్రతి విత్తనాలను ఎరువులను యంత్రాలను 90శాతం రాయితీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో ప్రతి రైతుకు పంట సాగు చేసుకునేందుకు రూ,,10వేలు పెట్టుబడి సాయం కింద ఇవ్వాలని కోరారు.రైతు సంఘం నాయకులు రామప్ప,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మల్లికార్జున,గుడిసె ఈరన్న, భీమప్ప,జిల్లా నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎండియుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం అందించే రేషన్ పంపిణీ ఎండియూ ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోడుమూరు ఎండియు ఆపరేటర్ల సంఘం నాయకులు నాగేష్, నాగభూషణ రెడ్డి తదితరులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఆపరేటర్లందరూ స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి జయన్నను కలిసి ఎండియూ ఆపరేటర్ల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. మాట్లాడుతూ జూలై మాసానికి సంబంధించి ఏండియుల ద్వార ప్రజా పంపిణీలో భాగంగా ప్రజలకు అందించే రేషన్ నిత్యవసర వస్తువులైన రాగులు, బియ్యానికి కార్డుదారుల నుంచి ఒకసారి వేలిముద్రలు,కందిపప్పు,చక్కెర, గోధుమపిండికి మరోసారి వేలిముద్రలు తీసుకోవాల్సిన పరిస్థుతులలో పంపిణీ చేయడం సాధ్యం కాదని తెలిపారు.ఇలాంటి పంపిణీ కారణంగా ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మొదలైందని, ఎండియూలను కూడా దుర్భాషలాడుతూ ప్రజలు ప్రభుత్వాన్ని నిందిస్తున్నారన్నారు.రాగులు,బియ్యం రెండుసార్లు వేర్వేరుగా కాటవేసి ఇవ్వడం ద్వారా పంపిణీ ఆలస్యం అవడంతో కార్డుదా రులు అసహనం వ్యక్తం చేస్తూ ఎండియులను దూషిస్తు న్నారని చెప్పారు. రేషన్ సరుకుల డిస్ట్రిబ్యూషన్ సమస్య తోపాటు సర్వర్ సమస్యతో ప్రతినెల మొదట్లో ఈ-పాస్ మిషన్లలో నెట్వర్క్ మొరాయించడం కూడా జరుగుతుం దన్నారు.ఈ పాస్ మిషన్లలో ఒకేసారి కార్డుదారుల వేలిముద్రలతో కంది పప్పు, చక్కెర, గోధుమ పిండి,రాగులు, బియ్యం వంటి తదితర సరుకులు ఒకేసారి ఇచ్చేవిధంగా చర్యలు ఎండియుల సమస్య గురించి ఉన్నత అధికా రుల దృష్టికి తీసుకెల్లి త్వరితగతిన పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఐసిడిఎస్, ఎండిఎంలకు సంబంధించిన కమిషన్ త్వరలోనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎండియూ ఆపరేటర్లు ఎల్లా కృష్ణ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - సి.బెళగల్ : సబ్సిడీపై రైతులకు పశుగ్రాస విత్తనాలు ఇస్తున్నట్లు సి బెళగల్ పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సబ్సిడీపై అందించే పశుగ్రాస విత్తనాలు మొక్కజొన్న రకం 250 కేజీలు, జొన్నరకం 250 కేజీలు సి.బెళగల్ పశువైద్య కేంద్రమునకు వచ్చినట్లు డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఈ పశుగ్రాస విత్తనాలు మొక్కజొన్నరకం ఆఫ్రికన్ టాల్ (ఏటి) రకం ఐదు కేజీల ప్యాకెట్ పూర్తి ధర 340 రూపాయలు కాగా రాయితీ 255 రూపాయలు ఫోను రైతు చెల్లించవలసిన ధర 5 కేజీల ప్యాకెట్ కు 85 రూపాయలు మాత్రమే అని అలాగే సి ఎస్ హెచ్24 ఎం ఎఫ్ జొన్నరకం ఐదు కేజీల ప్యాకెట్ పూర్తి ధర 460 రూపాయలు కాగా సబ్సిడీ 345 రూపాయలు పోను రైతు చెల్లించవలసిన ధర 115 రూపాయలు మాత్రమేనని కావున పశుపోషకులు పశుగ్రాస విత్తనాలు ఉపయోగించుకొని పశుగ్రాస కొరతను నివారించుకొనవలెనని పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ రైతులను కోరారు. మరిన్ని వివరాల కొరకు స్థానిక పశువైద్య కేంద్రంలో గాని రైతు భరోసా కేంద్రంలో గాని సంప్రదించవలెనని ఆయన తెలిపారు.

వర్షాలు లేకపోవడంతో పత్తి పంటను దున్నేసిన రైతు

విశాలాంధ్ర - కోసిగి : మండల పరిధిలోని అగసునూరు గ్రామానికి చెందిన కురువ.రాముడు అనే రైతు వర్షాలు లేకపోవడంతో పత్తి పంటను సోమవారం ట్రాక్టర్‌తో దున్నేశాడు. తనకు సొంత పొలం ఒక ఎకరా ఉందని, మరో మూడు ఎకరాలను కౌలుకు చేసి,మొత్తం నాలుగు ఎకరాల్లో పత్తి పంటను వేయడం జరిగిందని, అయితే సరైన సమయంలో వర్షాలు లేకపోవడంతో చెట్లు పూర్తిగా ఎండిపోయి ఎర్ర తెగులు సోకి నష్టాల బారిన పడినట్లు రైతులు బోరున విలపించాడు. నదీ తీర గ్రామమైన అగసనూరు గ్రామంలో పరిస్థితి ఇలా ఉందంటే మండలంలో ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తమలాంటి నష్టపోయి న రైతులను రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసి ఆదుకోవాలని వాపోయాడు.

సమాన వాటా కోసం పోరాటం



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నీళ్ళు నిధులు, నియామకాల్లో సమాన వాటా కోసం ఈనెల 28న చలో డిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాయలసీమ స్టీరింగ్‌కమిటి సభ్యులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.సోమవారం ఆయన తన స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ఎపికి అడుగడుగునా అన్యాయం జరుగుతుంద న్నారు. ఉమ్మడి ఎపిలో రాయలసీమ ప్రాంతం వారు సిఎం లు పని చేశారు అయినా నేటికీ రాయలసీమలో తాగు నీరు లేని పరిస్థితి నెలకొందన్నారు.నదులు ఉన్నా... నీళ్లు ఉన్నా.. రిజర్వాయర్లు లేవు, బ్రిటిష్ వారు కట్టిన డ్యామ్ వల్లే ఇప్పటికి నీరు అందుతుంద న్నారు. కర్నూలు రాజధానిగా పెట్టి మళ్లీ హైదరాబాద్ తరలించారని జగన్ మాత్రం న్యాయ రాజధాని పెడతా అంటున్నారని ఎద్దేవచే శారు. మాకు న్యాయ రాజధాని వల్ల, బెంచ్ వల్ల ఎంతమంది కి ఉద్యోగాలు వస్తాయని ప్రశ్నించారు. నలుగురికి జిరాక్స్ సెంటర్లు పెట్టడానికి మాత్రమే ఉపయోగ పడుతుందని, సిగ్గు లేకుండా మళ్లీ ఉత్సవాలు కూడా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు 26 వేల కోట్లతో కడుతున్నారని దీని వలన మూడు రాష్ట్రా ల్లో ఎనిమిది జిల్లాలు ఈ ప్రాజెక్టు వల్ల నష్టం జరుగుతుం దన్నారు. కడప, అనంతపురం, చిత్తూరు, జిల్లాలుకు నీరు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. అప్పర్ భద్ర వల్ల రాయలసీమ నాశనం అవుతుందని జగన్ కేంద్రానికి ఎందుకు చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ కి శంకుస్థాపన చేయడం తప్ప తండ్రి, కొడుకు లు చేసిందేమీ లేదన్నారు.మా పోరాటానికి జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వచ్చి మద్దతు ఇవ్వాలని, ఛలో ఢిల్లీ తరువాత రాయలసీమ రాజకీ యాలు మారతాయన్నారు.హక్కుల కోసంజులై 28న ఛలో ఢిల్లీకి పిలుపు నిచ్చామని ప్రత్యేక రైళ్లు కూడా ఏర్పాటు చేసేలా మాట్లాడామన్నారు.